17వ వసంతంలోకి సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 29 ఫిబ్రవరి 2024 | పేజీలు : 10

## జీహెచ్‌ఎంసీలో మంచినీటి సమస్యల పరిష్కారానికి చొరవ

### మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మంచినీటి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో పని చేయడం జరుగుతుందని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం వెస్టెండ్ కాలనీలో జలమండలి కార్యాలయంలో కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అధికారులు, వాటర్ లైన్‌మెన్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2లో

#### ఇంటర్‌పరీక్షల్లో కాపీయింగ్ జరిగితే

## ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్‌లపై కఠిన చర్యలు

▶▶ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి ▶▶ సిద్దార్థ కళాశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి28)ఃఇంటర్మీడియట్ పరీక్షల్లో కాపీయింగ్ జరిగినట్లయితే ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్ లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి హెచ్చరించారు.బుధవారం ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివ రాలను కలెక్టర్ నారాయణ రెడ్డి అడుగగా... ఈ పరీక్ష కేంద్రంలో 593 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 28 మంది పరీక్షలకు గైర్హాజరు అయ్యారని అధికారులు ఆయనకు వివరించారు. ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, విద్యార్థులు కాపీయింగ్ కు పాల్ప డకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని ఆదేశిం చారు.కాపీయింగ్, విద్యార్థులు ఒకరికి ఒకరు చూసి రాసుకోవడం, బిట్స్ క్వశ్చన్ లకు సిబ్బంది సహకరించినట్లయితే సంబంధితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఆయన వెంట స్థానిక తహసిల్దార్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

#### మార్చ్ 28న మహబూబ్ నగర్...

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28 ) :

మార్చి 28న మహబూబ్ నగర్ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉంటుందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా సమీకృాఎత కార్యాలయ సమావేశ మందిరంలో మహబుబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తారీఖు మహబుబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేస్తుందన్నారు. అదే రోజు నుండి ఎన్నికల కోడ్ వర్తింస్తుందని, ఉప ఎన్నికల కు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 4వ తేదీన ఎన్ని కల సంఘం విడుదల చేస్తుందని తెలిపారు. షెడ్యూల్ విడుదలతో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ శాసనమండలి పరిధిలోని మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎన్నికల కోడ్ తక్షణం అమలులోకి వచ్చిందని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మార్చి 4వ తేదీన నోటిఫికేషన్ జారీ, నామి నేషన్లకు తుది గడువు మార్చి 11, మార్చి 12న నామినే షన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 14 తుది గడువు, మార్చి 28 ఉదయం 8 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు, ఏప్రిల్ 4తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆయన తెలిపారు.

మిగతా 2లో

#### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి

## పాలాభిషేకం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28 ) కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీలలో గృాఎహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల్లోని మరో రెండు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడాన్ని స్వాగతిస్తూ బుధవారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మిగతా 2లో

## తిరిగి నిర్మిస్తే తాట తీస్తా...

▶▶ నాగారం మున్సిపల్‌లో అక్రమ షెడ్లు, నిర్మాణాల కూల్చివేత

▶▶ పోలీస్ బందోబస్తుతో చర్యలు చెప్పట్టిన మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్



కీసర,మేజర్‌న్యూస్ః నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి, చర్లపల్లి దారిలో నిర్మించిన పలు అక్రమ షెడ్లు, అదనపు అంతస్తుల మున్సిపల్ కమిషనర్ కొరడా ఘులిపించారు. మున్సిపల్‌కు స్థానికుల నుండి, సోషల్‌మీడియా వేదిక ద్వారా అనేక ఫిర్యాదులు అధికారులకు వేళ్తున్నాయి. వాటిపై విచారణ చేప్పటిన మున్సిపల్ క మీషనర్ జి.రాజేంద్రకుమార్ బుధవారం మున్సిపల్ సిబ్బందికి వాటిని కూల్చివేయాలని ఆదేశించారు.

మిగతా 3లో

# శివనామస్మరణతో మార్మోగిన కొనగట్టు శివాలయం

**-కన్నుల పండువగా శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వార్షికోత్సవాలు - శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 28) : కొనగట్టు శివాలయం శివనామస్మరణతో మార్మోగింది. శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



బుధవారం గణపతి పూజా, దీపారాధన, ధ్వజరోహన, రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, మంగళహారతలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీమల్లిఖార్జున స్వామికి అభిషేక కార్యక్రమం కన్నుల పండువగా జరిగాయి. హర హర.... మహాదేవ అంటూ భక్తులు శివనామస్మరణ చేసుకుంటూ స్వామివారిని అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మెన్ సున్నపు వసంతం, పూజారి సురేష్‌పంతులు, ధర్మకర్త మాణిక్యప్రభు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28 ) త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్. మహబూబ్నగర్. పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శెట్టిపల్లి మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ .కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి చేరవేసి ప్రచారం నిర్వహించాలన్నారు ఆరు గ్యారెంటీ లో భాగంగా నాలుగు గ్యారంటీలను 80 రోజుల్లో అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. మహబూబ్ నగర్ నుంచి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు మాజీ ఎమ్మెల్యే చల్ల వంశీచందర్ రెడ్డి.నాగర్కర్నూల్ పార్లమెంట్ నుంచి మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవిలు పోటీలో ఉండబోతున్నారని వారి గెలువునకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకులు ప్రజాప్రతినిధులు రాత్రంబవళ్లు కష్టపడి గెలిపించుకోవాలన్నారు. వంశీచంద్ రెడ్డి, మల్లు రవి గెలువుతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సస్యశ్యామలం మవుతుందని గత పాలకులు పాలమూరు పై సవతి తల్లి ప్రేమ చూపించి దత్తత తీసుకుంటామని మోసం చేశారన్నారు. ఈ ప్రాంత ముద్దుబిడ్డలను గెలిపించుకుంటే పాలమూరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నారాయణపేట ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తే రూ .500 కోట్లతో పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తారని కొడంగల్ ఎన్నికల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.



## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 28) : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో మొత్తం 4పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఉదయనే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగాయి. 15నిమిషాల ముందుగానే విద్యార్థులను అధికారులు పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 298మంది విద్యార్థులకు 16మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. వివేకానంద జూనియర్ కళాశాలలో 291 మంది విద్యార్థులకు 5మంది గైర్హాజరు. శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో 288మంది విద్యార్థులకు 12మంది దుమ్మా కొట్టారు. చేవెళ్ల మోడల్‌జూనియర్ కళాశాలలో 394మంది విద్యార్థులకు 33మంది గైర్హాజరయ్యారు. అన్ని కేంద్రాల్లో మొత్తం 1197మంది విద్యార్థులకు 66మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 1131మంది విద్యార్థులు పరీక్ష రాశారని పరీక్షల నిర్వాణాధికారి నరేష్ కుమార్ తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో 144సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.

### మార్చ్ 28న మహబూబ్ నగర్...

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలో పది మండలాలకు (అమన్గల్, ఫరూఖ్ నగర్, కేశంపేట్, కొందర్గు, కొత్తూరు, మాడ్గుల, తలకొండపల్లి, ఛౌదరి గూడెం, నందిగామా, కడ్తాల్) సంబంధించి 171 మంది ఓటర్లు ఉన్నారని, షాద్ నగర్ లోని ఎంపిపి కార్యాలయంలో పోలింగ్ కేంద్రం ఉంటుందని తెలిపారు.

రంగారెడ్డి జిల్లాలో సైతం నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ () నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలియాన్ టీంల బాధ్యతలను తెలియజేశారు. అసెంబ్లీ శాశన సభ ఎన్నికల మాదిరిగానే ఎన్నికల కోడ్ వర్తిస్తుందని, కోడ్ ఉల్లంఘించకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. జిల్లాలో ఎఫ్.ఎస్టి, ఎస్.ఎస్.టి, వియస్ టి టీములను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా త్వరలో టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. ఈసమావేశంలో మహమద్ అబ్దుల్ భారీ, (కాంగ్రెస్), జహింగిర్ ఖాన్ (కాంగ్రెస్), సాయితేజ ( కాంగ్రెస్), యన్.జగదీశ్వర్ బి.ఆర్.ఎస్ పార్టీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**కొత్తూర్‌లో ముగిసిన హన్‌మాన్ కబడ్డీ లీగ్ సీజన్-3**



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28): యువత క్రీడానైపుణ్యాలు పెంపొందించుకోవాలని ముఖ్యఅతిథులు సూచించారు. మండల పరిధిలోని కొత్తూర్‌లో హన్‌మాన్ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో సీజన్-3 కబడ్డీ క్రీడలు మంగళవారం ముగిసాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు.క్రీడాకారులుగా రాణించడానికి యువతకు సహాయసహ కారాలు అందిస్తామని తెలిపారు. గ్రామ నుండి జాతీయ స్థాయికి వరకు ఎదగాలన్నారు. స్పాన్సర్లుగా పల్లె సతీష్, మండల కృష్ణ, లకుమల్ల ఈశ్వర్,కర్నాటి శ్రావణ్, తోకల శ్రీనివాస్,మీగడ కుమార్ క్రీడాకారులకు స్ఫూర్తిని అందించారు. 5 జట్లు పాల్గొనగా యుపి యోధ విజయం సాధించింది మొదటి స్థానంలో నిలవగా, బెంగళూర్ బుల్స్ రెండవ స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో కోచ్‌లు కిషోర్, మహిపాల్, ఆర్గ నైజర్లు మీగడ శివకుమార్, అంబటి అర్జున్, ఆయిల మల్లేష్, కెప్టెన్లు దయ్యాల శ్రీకాంత్, మీగడి హరిప్రసాద్, దయ్యాల సురేష్, గణేష్, మణికంఠ, గ్రామస్తులు తోకల నర్సింహ,పెరుమల్ల శేఖర్,బుషపోగు నవీన్, దయ్యాల శ్రీనివాస్, రమేష్ ,ఎం.శ్రీకాంత్, శేఖర్, డి.శ్రీకాంత్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో మంచినీటి సమస్యల పరిష్కారానికి చొరవ

**మొదటిపేజీ తరువాయి...**

వాటర్ లైన్‌మెన్‌లతో మెయిన్‌లైన్‌సిబ్బందితో వారి సమస్యలు తెలుసుకున్నట్లు వివరించారు. ఏ రిజర్వాయర్‌కు నీరు అందడం లేదో తెలుసుకోవడం జరిగిందన్నారు. మెయిన్ లైన్ నుంచి వచ్చే నీరు గోల్డెన్ హైడ్, పీడీపీ, పిల్లర్ నెంబర్ 102 నుంచి వచ్చే నీరు తగ్గడం, నీరు సకాల కాలంలో అందడం లేదన్నారు. దీని వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకున్న మేయర్ ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అధికారి ఏళ్లమయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, రాములు, జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి

# పాలాభిషేకం

**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్, డిసిసి మెంబర్, మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్యా, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ ఎంఏ ఖలీల్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీ కృష్ణ నాయక్, కల్వకుర్తి జనరల్ సెక్రటరీ ఆలీం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్, పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, కాలే మల్లయ్య, జలాల్, సుమన్, సురేష్, గఫార్, దేవుడు, సురేష్ నాయక్, ఫరీద్, సురేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని మనిషి కేఎల్ఆర్

**- తప్పుడు మాటలు మాట్లాడితే సహించం - జల్‌పల్లి చెరువు కబ్జాదారులకు కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్ హెచ్చరిక**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి28):జల్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న పెద్ద చెరువు కబ్జాలపై పరిశీలించేందుకు వచ్చిన కేఎల్‌ఆర్ పై తప్పుడు ఆరోపణలు చేసి మాట్లాడితే సహించేది లేదని,వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ హెచ్చరించారు.జల్ పల్లి మున్సిపాలిటీలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జహంగీర్ మాట్లాడుతూ.జల్ పల్లి చెరువు కట్ట కింద గల సర్వేనెంబర్ 223 గల ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జారాయుళ్లు కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నరనే విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఈనెల 26న చెరువు సమీపంలో ఎఫ్ టిఎల్ లో వెలిసిన నిర్మాణాలను పరిశీలించారు.ఈ పర్యటనతో హడలిపోయిన భూ కబ్జాదారులు రాత్రి సమయంలో ఈ భూములు కాంగ్రెస్ పార్టీకి చెందినవి అంటూ గోడలపై రాతలు రాసి కెఎల్‌ఆర్ పై తప్పుడు ప్రచారాలు చేసేందుకు కుట్రపన్నారు.స్వాతంత్ర సమరయోధుడి కుటుంబాన్ని అడ్డుగా పెట్టి ఆరోపణలు చేయడం వెనక కబ్జాదారుల హస్తం ఉందన్నారు.ధరణి రికార్డులలో స్వతంత్ర సమరయోధుడి కి సంబంధించిన స్థలం లేదన్నారు.ఒకవేళ రికార్డులలో ఉంటే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కుల సంఘాలకు స్థలాలు కేటాయించినప్పుడు భూ యజమానులు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. అయినప్పటికీ ఎఫ్ టిఎల్ లో సాగు మాత్రమే చేసుకోవాలని ఎలాంటి చదును చేసి నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు గుర్తుంచుకోవాలని సూచించారు.గోడలపై రాతలు రాసి కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నామన్నారు.ఈ సమావేశంలో జల్ పల్లి గ్రామ కోఆర్డినేటర్ చింతకింది నవీన్ గౌడ్, నాయకులు బాలాజీ, నవాజ్, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సిసి రోడ్ల నిర్మాణాలను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి



- టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవ రి28)॰ జిల్లాలో సీసీ రోడ్లకు సంబంధించి నిర్మా ణా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా అధికా రులకు సి సి రోడ్ల నిర్మాణ పనుల ను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తూ మార్చి 15 లోపు పూర్తిచేయా లని ఆయన అధికారులను ఆదేశించారు. మీకున్న వర్క్ లోడ్‌ను వెరిఫై చేసుకోవాలని,రోజుకు ఎంత, ఎన్ని మీటర్ల సి సి రోడ్డు వేయగలుగుతున్నా రు, చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లాలో సి సి రోడ్లకు మంజూరైన నిధులతో అంచనాలను రూపొందించుకుంటూ సి సి రోడ్ల పనులను వేగవంతం చేసి మార్చి 15 వరకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా సి సి రోడ్ల నిర్మాణ పనుల పురోగతికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ పనులలో భాగంగా ఎఫ్‌టిఓ జనరేట్ చేస్తూ గ్రామాలలో లేబర్ సమావేశాలు నిర్వహించి లేబర్‌ను మోబిలైజ్ చేయాలనీ, గ్రామస్తులకు ఉపయోగపడే పనులు చేయించాలని ఆదే శించారు. ఈ టెలి కాన్ఫరెన్సులో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు ఉమేష్, శ్రీరాములు,డి ఇలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తిరిగి నిర్మిస్తే తాట తీస్తాం...




**మొదటిపేజీ తరువాయి...**

నాగారం మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టిన నాలుగు అక్రమ షెడ్లు మరియు మూడు అదనపు అంతస్తుల కల్గిన భవన నిర్మాణములను పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేశారు. కూల్చివేసిన షెడ్లు, భవన నిర్మాణాలు తిరిగి నిర్మిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని కావున ఎవరైనా అనుమతులు పొందిన తర్వాతనే నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిపిఎస్ కావ్య, పోలీసు సిబ్బంది రాచకొండ - కీసర, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



అదనపు భవనంను కూల్చిన మున్సిపల్ అధి కారులు.

# మార్చి 1న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారిణి ఎం.వై. నిర్మల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 28)॰ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు, జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయం ఆద్వర్యంలో, మార్చి 1న, శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రూం నెంబర్: ఎస్ - 9 లో జాబ్ మేళాను నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి కల్పన ఆధికారి ఎం.వై. నిర్మల తెలిపారు. ఈ జాబ్ మేళాలో ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ, ఇంటర్న్, పి.వో పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసుకుంటుందని తెలిపారు. అభ్యర్థులు డిగ్రీ, ఎం.బి.ఏ పాసై ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వేతనం చెల్లిస్తారన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు లిలిలి. నితిఇ.ణనీల.తిని పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుని ఇంటర్వ్యూ కు హాజర్ కావాలన్నారు. అదనపు సమాచారం కోసం సెల్.నెంబర్: 7386809422 కు సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

# జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించిన జిల్లా వాసి




అవార్డును అందకుంటున్న దృశ్యం.

వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)॰

జిల్లా కేంద్రానికి చెందిన సిద్దార్థ విద్యాసంస్థల డైరెక్టర్ సి వేణుగోపాలరావు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా పిజిలో కమ్యూనికేషన్ జర్నలిజంలో బుధవారం గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం సమాజానికి చేయాల్సిన మెలకువలు, పూర్తి అవగహన తెలుసుకోగాలిగాను అన్నారు. ఈ సందర్భంగా ఆయనను కుటుంబ సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు.

# దాదాపూర్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)॰

జాతీయ సైన్స్ దినోత్సవం దోమ మండల పరిధిలోని దాదాపూర్ సన్ షైన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. 1954లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారంతో సత్కరించింది ఆయన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజు ను ఫిబ్రవరి 28నా జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ గౌడ్, ఉపాధ్యాయులు హనుమంత్, రజిత, సనా,ప్రమీల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీలు వద్దంటూ రైతుల ధర్నా



ఫార్మా కంపెనీలు వద్దంటూ ధర్నా చేస్తున్న రైతులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): ఫార్మా కంపెనీలు తమకు వద్దంటూ రైతులు ధర్నా నిర్వహించారు. దుద్యాల మండలంలోని హకీంపేట, పోలెపల్లి, లగచర్ల గ్రామాల్లో ఫార్మా కంపెనీ కోసం అధికారులు సర్వే చేపట్టడంతో బుధవారం ఆయా గ్రామాల రైతులు, ప్రజలు హకీంపేట్‌చౌరస్తాలో ధర్నా నిర్వహి ంచారు. ఫార్మా కంపెనీతో కాలుష్యం, భూసార జలాలు కలుషితం అవడంతో పాటు తాము తీవ్రంగా నష్టపోతామని వాపోయారు. వాటి స్థానంలో ఏవైనా కళాశాలలను ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామన్నారు. అనంతరం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ దానయ్యకు వారు వినతి పత్రాలు అందించారు.

# యువత క్రీడలల్లో కూడా రాణించాలి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)॰

యువత క్రికెట్ క్రీడలకు ఆకర్షితులు కావాలని యూసుఫ్ యునుస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత క్రీడల్లో అన్ని క్రీడ రంగాల్లో రాణించడం అభినందనీయమని అన్నారు. సంగారెడ్డి స్టేడియంలో మోమిన్ పెట్ క్రికెట్ జట్టు సదాశివపేట క్రికెట్ జట్టు హోరా హోరి క్రికెట్ పోటీ నిర్వహించారు. సంగారెడ్డి స్టేడియంలో షాగౌస్ దాబా వారి సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. మోమిన్ పెట్ జట్టు సదాశివ పెట్ సల్మాన్ సిసి జట్టు క్రికెట్ పోటీలో ఉండగా మోమిన్ పేట్ వారియర్స్ గెలుపొందారు. గెలుపొందిన వారికి దాత యూసుఫ్ యూ న్యూస్ చేతుల మీదుగా కప్పు బహుమతి బహూక రించి యువత క్రీడల్లోముందుకు రావడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమం లో యూసుఫ్ యూ న్యూస్ బెస్ట్ బ్యాట్స్మెన్ అమీర్ బెస్ట్ బ్యాలెన్స్ ముజామిల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయానికి విరాళం అందజేత



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28):

కొడంగల్ మండలంలోని సంగాయి పల్లి గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయానికి విరాళం అందించారు. కొడంగల్ పట్టణానికి చెందిన అచ్చుకట్ల బుగ్గమ్మ, రిటైర్డ్ హెచ్ఎం బాలకిష్టయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అచ్చుకట్ల శ్రీకాంత్ ఆలయంలో శివలింగం, నంది, మల్లన్న స్వామి, బొడ్రాయి విగ్రహాల కోసం రూ.55,000 విరాళం అందించారు.

# జిల్లా ఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ ఆనంద్ కుమార్



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)॰ దోమ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీపైని వచ్చిన జి. ఆనంద్ కుమార్ బుధవారం జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మేరకు పుష్పగుచ్ఛ అందజేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): కొడంగల్ పట్టణంలోని కార్గిల్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్టాపన సందర్భంగా గురువారం కొడంగల్, రావుల్‌పల్లి, టేకుల్‌కోడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ఇందనూర్, కస్తూర్‌పల్లి, చంద్రకల్, మాటూర్, రుద్రారం, టేకుల్‌కోడ్, నాగారం, పాటిమీదిపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

## -సి వి రామన్ జయంతి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 28): సి వి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ దావుత్ ఖాన్ గూడలో ఉన్న డిగ్రీ కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో సి వి రామన్ జయంతి వేడుకలు పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాధిక మాట్లాడుతూ... దేశం కోసం వివిధ విభాగాలలో ప్రజల కోసం పరిశోధన నిర్వహిస్తూ గొప్ప ఫలితాలు అందిస్తున్న శాస్త్రజ్ఞుల కృషికి కృతజ్ఞతలు తెలిపారు. సి వి రామన్ ఎఫెక్ట్ రేడియేషన్ ప్రభావానికి టెక్నాలజీ అభివృద్ధి చెందిన గొప్పగా మార్పు అభివర్ణించారు. జాతీయ సైన్స్ దినోత్సవానికి ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ శ్రీనివాసులు కూచిపూడి సైంటిస్ట్ డిఆర్డిఓ డిప్యూటీ టెక్నాలజీ డైరెక్టర్ అడ్వాన్స్డ్ సిస్టం లేబరేటరీ అడ్వాన్స్డ్ నాన్ డిస్టిక్ ఎవాల్యూయేషన్ టెక్నిక్స్ అనే అంశంపై చక్కని అవగాహన కల్పించి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇందులో రామన్ ఎఫెక్ట్ను వివరిస్తూ అణువు అణువులో ఏర్పడే కంపన భ్రమణ పరివర్తన ఆధారంగా వాటి నిర్మాణాలను వివరించవచ్చుని పర్యావరణ కాంతిని ఉపయోగిస్తూ సమకాలలీక కాలంలో రిమోర్ట్ సెన్సింగ్ వ్యవస్థ అనువర్తనాలను వివరించారు. వైద్యశాస్త్రంలో వివిధ రోగాల లక్షణాలు తెలుసుకొనుటకు విద్యుత్తు అయస్కాంత వికరణం యొక్క ప్రాముఖ్యత విశ్లేషణ చేశారు. ఆటోమొబైల్ రంగంలో కాంపోజిట్ మెటీరియల్ యొక్క నాన్ డిస్ట్రిక్ట్వ్ టెక్నిక్స్ మొదలైన అంశాలను విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ వక్త వివరించిన అంశాల విశ్లేషణ చేస్తూ వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు వక్త ను శాలువా జ్ఞాపకతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ అగ్రహారం చందోజీ రావు, లెక్చరర్ డాక్టర్ వై కిరణ్మై,రామ్గోపాల్ రెడ్డి, తనూజ రాజేశ్వరి, శ్రీనివాసులు, సురేష్, వెంకన్న, సురేందర్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 3న ఉచిత వైద్య శిబిరం



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): వీఆర్ఫర్ సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్కాపూర్ టౌన్షిప్ 16వ రోడ్ నేతాజీ పార్కు లోపల 3వ తేది మార్చిన ఆదివారం రోజు ఉదయం 7 నుండి 12 వరకు మెడ్కేర్ డయాగ్నొస్టిక్ వారు నిర్వహించ తలపెట్టిన ఉచిత మోగా ఆరోగ్య శిభిరానికి మున్సిపల్ కమిషనర్ అనుమతితో మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు, కోశాధ్యక్షులు దీలిప్‌కక్కడ్ 8వ వార్డు కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్‌తో కలిసి పార్కులోని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడ్కేర్ డయాగ్నొస్టిక్ డైరెక్టర్ తబ్రేజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్

## -విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

## -స్కూల్ డైరెక్టర్లు నల్ల నాయుడు.





చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 28) : విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందని సత్యసాయి గ్రామర్ హై స్కూల్ డైరెక్టర్లు నల్ల నాయుడు, నల్ల భారతి అన్నారు. మండల కేంద్రంలోని సత్యసాయి గ్రామర్ స్కూల్‌లో బుధవారం ఆకాడమిక్ ఫేర్ సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల ప్రతిభను, వారి ఆలోచనలు, సృజనాత్మకత, నైపుణ్యాలు వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనుకున్న లక్ష్యాలను ఏర్పర్చుకుని వాటిని సాధించే దిశగా పయణించాలన్నారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్నేహలత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 28): జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నాడు బడంగ్పేట్ లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్లో విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో లార్డ్స్ ఓలింపియాడ్ పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవ విద్యార్థుల వారి వారి మేధస్సుకు తగ్గట్టుగా విజ్ఞాన ప్రదర్శన చేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని చాటుతూ, వాహనాల ప్రమాదాలను నివారించే టెక్నాలజీ, ఆహార అలవాట్లను చెపుతూ సాగిన ప్రదర్శన చూపర్లను అమితంగా ఆకర్షించిందని కొనియాడారు. ఈ సందర్భంగా లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... విజ్ఞానం వైజ్ఞానిక సాంకేతిక సామర్థ్యం ప్రతి విద్యార్థికి అత్యంత ఆవశ్యకం అని విద్యార్థులందరూ విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. లార్డ్స్ డీన్ సతీష్ కుమార్ తో కలిసి లార్డ్స్ ఓలింపియాడ్ ప్రిన్సిపాల్ భానురు శ్రీనివాసరెడ్డి వైజ్ఞానికా సాంకేతిక ప్రవర్గంలో నిమగ్నమైన చిన్నారులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా

## - తీగల కృష్ణారెడ్డి జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తాం

## - రాబోయే ఎంపీ ఎన్నికల్లో పదికి పైగా ఎంపి స్థానాలు మావే జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి28): మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డిపై జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు జల్ పల్లి 16 వ వార్డు కౌన్సిలర్ బుడుమల యాదగిరి,జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు దూడల సుధాకర్ గౌడ్.బుధవారం జల్ పల్లిలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,తీగల అనిత రెడ్డి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్‌లో చేరారు.దీనిని జీర్ణించుకోలేక కొంత మంది జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మా నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. గతంలో మహేశ్వరం ఎమ్మెల్యేగా తీగల కృష్ణారెడ్డి అనేక అభివృద్ధి పనులు చేశారని మీ బిఆర్ఎస్ నాయకుల్లాగా కబ్జాలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన సబితా ఇంద్రారెడ్డి మీ నాయకురాలు బిఆర్ఎస్ పార్టీలో చేరి కార్యకర్తలతో అనేక భూములను కబ్జాలు చేయించారన్నారు.గతంలో మా నాయకులు తీగల కృష్ణారెడ్డి జల్ పల్లి చెరువు కోసం తొమ్మిది కోట్లు మంజూరు చేయిస్తే.ఆ చెరువు కింద ఎఫ్ టిఎల్ భూములు మొత్తం కబ్జాలు పెట్టి అమ్ముకున్న నాయకులు మీరన్నారు.మా నాయకుడు తీగల కృష్ణారెడ్డి ఎక్కడైనా ఒక గజం భూమి కానీ కబ్జా పెట్టి అన్యాయంగా లాక్కుంటే, ఆక్రమంగా సంపాదిస్తే దేనికైనా మేము రెడీ అని ఛాలెంజ్ చేశారు.మరొక్కసారి మా నాయకుడి పైన తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు.తీగల కృష్ణారెడ్డి వెంటే ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సుదర్శన్, నరసింహ,వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో సజావుగా ఇంటర్ పరీక్షలు : ఇన్‌స్పెక్టర్ జీ.హరికృష్ణారెడ్డి




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28) : నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో ఇంటర్మీడియెట్ పరీక్షలు సజావుగా జరిగేలా చూస్తామని నార్సింగి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ జీ.హరికృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఇంటర్మీడియెట్ పరీక్షా కేంద్రాలను ఆయన పోలీసు సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా జరిగే ఇంటర్మీడియెట్ పరీక్షల్లో భద్రత సమస్యలు లేకుండా చూస్తున్నామన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమకు తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## తాండూరు కాంగ్రెస్‌లో
# ఉడుములు, నల్లపిల్లిల లొల్లి లొల్లి

- బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నేతలు రాకతో కన్నెర్ర చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు
- ఎంతో శ్రమించి పార్టీని గెలిపించాం
- దగల్బాజీ వారితో పార్టీకి నష్టం
- ఆలోచనలో పడ్డా కాంగ్రెస్ పెద్దలు




తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 28)ః తాండూరు కాంగ్రెస్ పార్టీలోకి బిఅర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు,ప్రజాప్రతినిధులు జంప్ ల మీద జంప్ లు కావడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు కన్నెర్ర చేస్తున్నారు. ముఖ్యంగా ఉడుములు,నల్ల పిల్లిలుగా పేరు పొందిన కొందరు నేతలు రావడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు ఏకంగా ప్రెస్ మీట్ లు పెట్టీ వారివారి రాకను వ్యతిరేకిస్తున్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గెలుపొందగా బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి ఓటమి చెందిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస పార్టీ కుడా అధికారంలోకి రావడంతో బిఅర్ఎస్ పార్టీకి చెందిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో తాండూరు సెగ్మెంట్ ప్రాంతంలో కుడా పలువురు ప్రజాప్రతినిధులు,నేతలు జంప్ ల మీద జంప్ అవుతున్నారు. తాండూరులో ఎప్పటి నుండో బిఅర్ఎస్ పార్టీలా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి గ్రూప్,తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన రెండు గ్రూప్ లు ఉన్నాయి. మహేందర్ రెడ్డి గ్రూప్ కు చెందిన కొందరు నేతలు ఎన్నికల ముందు బిఅర్ఎస్ పార్టీకి జలక్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారు. మహేందర్ రెడ్డి గ్రూప్ కు చెందిన మరికొందరు నేతలు పైలెట్ రోహిత్ రెడ్డి వెంటనే ఉంటూ గుంత నక్కల్ల గోతులు తవ్వారు.చిల్లర పైసలకు గీతాలు ఎక్కువ అన్నట్లు అందిన మేరకు మ్యామ్యాళ్లు రాబట్టుకున్నాడు. ఈ ధగా కొర్లు అక్కడ మోసం చేసిన పని బయట పడడంతో పైలెట్ రోహిత్ రెడ్డికి దూరం అయ్యారు. ఇప్పుడు ఒక్కొక్కరు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. కొన్ని రోజుల క్రితం తాండూరు టౌన్ తో పాటు బషీరాబాద్ కు చెందిన కొందరు నేతలు కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయ్యారు. తాజాగా రెండు రోజుల క్రితం యాలల మండలం కు చెందిన ఇద్దరు నేతలు కలిశారు దీంతో యాలలకు చెందిన నేతలు బుదవారం నాడు ప్రెస్ మీట్ పెట్టీ వారి రాకను తీవ్రంగా వ్యతిరేకించారు.ఎన్నికల ముందు ఒక్క నేత ఎమ్మెల్యే సోదరుడైన శ్రీనివాస్ రెడ్డికి చెందిన ప్యాక్టరిని క్లోజ్ చేస్తానని స్పీచ్ లు ఇచ్చారు. మరో నేత తన తలకు ఉన్న వెంట్రుకలు ఎగురవేస్తూ ఎన్నో బిల్డఫ్ లు ఇచ్చారు.ఇప్పుడు సిగ్గు, లజ్జ లేకుండా కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు వచ్చారు అని పలువురు నేతలు వారి పై కనేర్ర చేశారు.బిఅర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నేతలు కాంగ్రెస్ పార్టీ లోకి రావడంతో ప్రతి మండలంలో ఇదే పరిస్థితి జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశం అని ఇప్పుడు ఇలాంటి వారినీ చేర్చుకుంటే ప్రజల్లో వ్యతిరేకం వస్తుంది అని పలువురు నేతలు అంటున్నారు. దీంతో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుడా ఆచితూచి అడుగులు ముందుకు వేస్తున్నారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ వార్షిక బడ్జెట్ అంచనా 23కోట్ల 35లక్షల2వేలు



వార్షిక ఆదాయ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ప్రణీత.

కీసర,మేజర్‌న్యూస్ఃదమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ గారి అధ్యక్షతన జరిగిన 2024-2025 అంచనా బడ్జెట్ సమావేశము 23 కోట్ల 35 లక్షల 02 వేలతో ఆమోదించారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన కౌన్సిలర్లు, కమీషనర్ వార్షిక ఆదాయం, ఖర్చులపై సమిక్ష నిర్వహించారు. ఇందుల్లో భాగంగా 2024- 25 వార్షి ఆదాయం రూ . 23,35.02 కాగా ప్రారంభ నిల్వ రూ. 52.77, వ్యయం రూ.22,76.71గా ఉంది. ఇందుల్లో పన్నుల ద్వారా రూపాయలు 820.00(8 కోట్ల 20 లక్షలు) ఇంటి నిర్మాణ అనుమతులు, వ్యాపార సంస్థల లైసెన్స్ ఫీజులు తదితర ద్వారా రూ.1372.25 (13 కోట్ల 72 లక్షల 25 వేలు), పట్టణ ప్రగతి 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.90.00(తొంభై లక్షలు), ప్రారంభ నిలువ రూపాయలు 52.77(52 లక్షల 77 వేలు)కలిపి మొత్తం రూపాయలు 2335.02 (23 కోట్ల 35 లక్షల 2 వేలు). 2024-25 సంవత్సరమునకు ఆదాయం రానున్నట్లు అంచనా వేశారు. అదేవిధంగా హరితహారం బడ్జెట్ కొరకు 2,25.06 (2 కోట్ల 25 లక్షల 6వేలు), వేతనాలు రూ.4,85.00(4 కోట్ల 85 లక్షలు), అభివృద్ధి పనులకు రూ. 2,80.00(2కోట్ల 80 లక్షలు), బలహీన వర్గాల సంక్షేమం కొరకు 6,09.65 (6కోట్ల 9 లక్షల 65 వేలు)పరిపాలన ఇంజనీరింగ్ నిర్వహణకు రూ. 423.00.(4కోట్ల 23 లక్షలు), పట్టణ ప్రగతి పనులు చేపట్టేందుకు రూ. 254.00( 2కోట్ల 54 లక్షలు),మొత్తం రూపాయలు 22,76.71 (22కోట్ల 76 లక్షల 71వేలు)గా కేటాయిస్తూ వార్షిక అంచనా వ్యయం బడ్జెట్ రూపొందించినట్లు అధికారులు వివరించారు . బడ్జేట్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖీ.రాజమల్లయ్య, డి.ఈ.ఈ చిరంజీవులు, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగాయిపల్లి సుజాత, కొత్త హేమలత, కొత్త సురేఖ ,వరగంటి వెంకటేష్ ,మాదిరెడ్డి పావని రెడ్డి ,సంపన్న బోల్ బోల్ స్వప్న, గోగుల సరిత ,ముప్ప శ్రీలత , గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ , వసుపతి రమేష్ గౌడ్ ,మాదిరెడ్డి నరసింహారెడ్డి ,రామారం శ్రీహరి గౌడ్, కో - ఆప్షన్ సభ్యులు వడియాల రజిని ,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు ,వార్డు ఆఫీసర్ సాయిలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక వసతులకే పెద్దపీట

- 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్
- రూ. 25 లక్షలతో గ్రీన్ సిటీ కాలనీలో సిసి రోడ్డు పనుల ప్రారంభం



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ః మౌలిక వసతులకే పెద్దపీట వేస్తున్నామని బోడుప్పల్ కార్పొరేషన్ 4 వ డివిజన్ కార్పొరేటర్‌కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ అన్నారు ఈ మేరకు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లుగా కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తెలిపారు. సుమారు రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రీన్ సిటీ కాలనీ నుండి అనఘాపురి కాలనీ లింకు సీసీ రోడ్డు పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, అనఘాపురి కాలనీ అధ్యక్షులు వెల్లెంకి జయపాల్ రెడ్డి, గ్రీన్ సిటీ కాలనీ అధ్యక్షులు చామల బిక్షం రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ వాకిటి శ్రీనివాస్ రెడ్డి, చిన్నం బీరప్ప, సాయి రాజ్ గౌడ్, బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప, కాలనీవాసులు ఏనుగు మోహన్ రెడ్డి, రేగు శేఖర్, అప్పిడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తేవాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి28)ఃనూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వాసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి రావడానికి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన వికారాబాద్‌లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించి పనులను పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారుల సూచించారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం...

- కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



ఆర్థిక సహాయం అందిస్తున్న కేఎస్ఆర్ ట్రస్టు సభ్యులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ఃనిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డే వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించారు. ఈ విషయం తన ట్రస్ట్ సభ్యుల ద్వారా తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచుల ద్వార ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చాపలగూడెం మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నరేష్, మల్లయ్య, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

- కుల్కచర్ల తహసిల్దార్ మురళీధర్



కె వి ఎం పాఠశాలలో సైన్స్ సైన్స్ ఫెయిర్ తిలకిస్తున్న తహసిల్దార్ మురళీధర్.

కుల్కచర్ల,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి28):విద్యార్థిని,విద్యార్థులోనే దాగివున్న ప్రతిభను వెలికి తీసేలా పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించాలని తహసిల్దార్ మురళీధర్ అన్నారు.మండల కేంద్రంలోని కె.వి.యం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... చిన్నతనంలోనే విద్యార్థుల దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేలా సైన్స్ ఫెయిర్ నిర్వహించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులకు వారికి నచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కరణం ప్రహ్లాద రావు,మండల విద్యాధికారి అభిబ్ అహ్మద్, కరణం పద్మావతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రాములు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్,కెవీఎం పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# బాటసింగారం ఎఫ్ఎస్‌సీఎస్‌లో ప్రశాంతంగా ముగిసిన అవిశ్వాసం

**- చైర్మన్ విఠల్‌రెడ్డి పై బలపరీక్షకు ప్రత్యేక సమావేశం - డీసీఓ, ప్రిసైడింగ్ అధికారి ధాత్రిదేవి సమక్షంలో నిర్వాహణ**

**- గైర్హాజరైన చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి, డైరెక్టర్లు పగిళ్ల బాల్‌రెడ్డి, కందాడి మహిపాల్ రెడ్డి - మెజార్టీ సభ్యుల మద్దతుతో నెగ్గిన అవిశ్వాసం ? - చైర్మన్‌గా చేగూరి భరత్ ఎన్నిక లాంచనమే - కోర్టు ఆదేశాలతో ఫలితాలు గోప్యం**

**-సీల్డ్ కవర్‌లో కోర్టుకు అందజేసిన ప్రిసైడింగ్ అధికారి - మార్చి 7న తుది ఫలితం వెలువడే అవకాశం**





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ 28 : అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి పై సంఘం డైరెక్టర్లు ప్రవేశ పెట్టిన అవిశ్వాసం ప్రశాతంగా ముగిసింది. ఈ నెల 8న సంఘం డైరెక్టర్లు 9 మంది చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి పై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ సంతకాలతో కూడిన పత్రాన్ని డీసీఓకు అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు డీసీఓ, ప్రిసైడింగ్ అధికారి ధాత్రిదేవి తన సమక్షంలో బుధవారం సంఘం కార్యాలయంలో బలపరీక్షకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బలపరీక్ష సందర్భంగా ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా పోలీసులు కార్యాలయం ముందు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం 11:30 గంటలకు సమావేశం ప్రారంభం కాగా చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి, డైరెక్టర్లు పగిళ్ళ బాల్‌రెడ్డి, కందాడి మహిపాల్ రెడ్డి సమావేశానికి గైర్హాజర్ అయ్యారు. మొత్తం 13 మంది సభ్యులకు గాను అబ్దుల్లాపూర్‌మెట్‌కు చెందిన గుండె సత్యనారాయణ ఈ మధ్య కాలంలో అనారోగ్య కారణాలతో మృతి చెందగా ప్రస్తుతం 12 మంది సభ్యులు ఉన్నారు. బలపరీక్షకు 2/3 మెజార్టీ అంటే 9 మంది సభ్యుల మద్దతు తప్పని సరిగా అవసరం కావాల్సి ఉండగా ఇందులో వైస్ చైర్ పర్సన్ నార్లకొండ మల్లమ్మ, చేగూరి భరత్, లక్ష్మమ్మ, మొగుళ్ల చిన్న యాదిరెడ్డి, బిజిలి బాల నర్సింహ, గంట శ్రీనివాస్ రెడ్డి, మేకల రాములు, మహేందర్ రెడ్డి, కొత్తపల్లి జైపాల్‌రెడ్డి హాజరై చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి పై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తి తమ మద్దతును తెలిపినట్లు తెలిసింది. అవిశ్వాసం ప్రకటించిన 9 మంది మంది సభ్యులు పూర్తిస్థాయిలో హాజరై చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డికి వ్యతిరేకంగా బలపరీక్షలో పాల్గొన్నట్లు సమాచారం.

కోర్టు ఆదేశాల నేపథ్యంలో... తన పై అవిశ్వాసం ప్రకటించిన సంఘం డైరెక్టర్లలో కొంత మంది డిఫాల్టర్లు ఉన్నారని, వారు తన పై అవిశ్వాసం ప్రవేశ పెట్టేందుకు అనర్హులని వారిని అవిశ్వాసంలో పాల్గొనకుండా వారి ఓటింగ్‌ను రద్దు చేయాలని



కోరుతూ చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. చైర్మన్ పై ప్రవేశ పెట్టిన అవిశ్వాసానికి బలపరీక్ష నిర్వహించి ఫలితాన్ని వెల్లడించకుండా గోప్యంగా ఉంచి సీల్డ్ కవర్‌లో తనకు అందజేయాలని కోర్టు ఆదేశించిన నేపపథ్యంలో డీసీఓ ధాత్రిదేవి అవిశ్వాసం పై బలపరీక్ష నిర్వహించి వీడియో రికార్డింగ్‌తో పాటు సీల్డ్ కవర్‌ను కోర్టుకు అందజేశారు. కాగా మార్చి 7వ తేదిన కోర్టు తుది ఫలితాన్ని వెల్లడించే అవకాశం ఉంది.

చైర్మన్‌గా చేగూరి భరత్ ఎన్నిక లాంఛనమే... చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి పై అవిశ్వాసం ప్రకటించి 21 రోజుల పాటు క్యాంపుకు వెళ్లిన సంఘం సభ్యుల అజ్ఞాతానికి తెరపడింది. భరత్ నేతృత్వంలో క్యాంపుకు తరలిసి మెజార్టీ సభ్యులు బలపరీక్షకు మద్దతు తెలపడంతో చైర్మన్‌గా చేగూరి భరత్ ఎన్నిక లాంఛనమే కానుంది. మార్చి 7వ తేది వరకు అంటే మరో వారం రోజుల పాటు కోర్టు తీర్పు కోసం వేచి చూడాల్సిందే. ఇదిలా ఉండగా చేగూరి భరత్ మద్దతుదారులు సంబురాల్లో మునిగితేలారు.

## రంజాన్ పండుగ ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి28):ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పండుగ మాసం సమీపిస్తున్న సందర్భంగా 21వ వార్డ్ కౌన్సిలర్ షేక్ ఫమీద అఫ్జల్ వాది ఏ ముస్తఫా లోని మస్జిద్ లలో అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. మసీదులో లైట్లు,మైకులు, మంచినీటి సదుపాయం ఉంటుందన్నారు.నెల రోజులపాటు మసీదులో ఇఫ్తార్ విందుల నిర్వహణ ఉంటుందని తెలిపారు.

## సైన్స్ ఫెయిర్‌లో ఆకట్టుకున్న నారాయణ విద్యార్థుల ప్రదర్శన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి28):నారాయణ స్కూల్ విద్యార్థులు వారిలో ఉన్న ప్రతిభ నం, క్రియేటివిటీ ని బయటపెట్టారు.జల్ పల్లి శ్రీరామ కాలనీ లోని నారాయణ స్కూల్ లో బుధవారం సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను విద్యార్థులు ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఇచ్చి శభాష్ అనిపించుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా సైన్స్ ఫెయిర్ లో పాల్గొని అనేక ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిఎం గోపాల్ రెడ్డి,ఏజీఎం రవీంద్రబాబు పాల్గొని విద్యార్థుల ప్రతిభను గుర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులు సైన్స్ రంగంలో అభివృద్ధి చెందినప్పుడే దేశం పురోగమిస్తుందని తెలిపారు. చక్కటి సైన్స్ ప్రదర్శన చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి ఓ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపల్ రవికుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఆర్ఎన్ రెడ్డి నగర్‌లో ఘనంగా సైన్స్ దినోత్సవాలు

**శ్రీ విద్యావాణి హైస్కూల్లో సి వి రామన్ జయంతి వేడుకలు**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 28): లార్డ్స్ శ్రీవిద్య వాణి హై స్కూల్ లో సి.వి.రామన్ జయంతి వేడుకలతో పాటు జాతీయ సైన్స్ దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ.... నేటి ఆధునిక జీవితంలో మానవులకు సైన్స్, విజ్ఞానం చాలా అవసరమని అన్నారు. విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానం పై పట్టు సాధిస్తే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా రాణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాసరెడ్డి ప్రిన్సిపల్ కిషన్ రావు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28): మాడ్గుల మండలం జర్పులతాండ గ్రామపంచాయతికి చెందిన తాజా మాజీ సర్పంచ్ జర్పుల హీరాదేవి, మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ దంపతుల కుమారుడు, బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్‌నాయక్ వివాహ కార్యక్రమాన్ని బుధవారం దుబ్బతాండలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్, తెలంగాణ కుమ్మరసంఘం రాష్ట్ర నాయకులు సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నేనావత్ రాజునాయక్, జర్పులతాండ తాజా మాజీ ఉపసర్పంచ్ నేనావత్ జైపాల్‌నాయక్ బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గౌని లాలయ్యాగౌడ్, ఆమనగల్లు మార్కెట్‌కమిటి డైరెక్టర్ నిరంజన్‌జీ, చంద్రాయన్‌పల్లి తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రెడ్డిరెడ్డి కృష్ణారెడ్డిలతో పాటు వివిధ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు విజయ్‌కుమార్‌నాయక్, విజయ (మాధురి)లను ఆశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల గిరిజన సంఘాల నేతలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడానికి ప్రదర్శనలు తోడ్పడతాయి

**నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 28): విద్యార్థులు వినూత్నం గా ఆలోచించడానికి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడ తాయని నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మ కొండ విటఠల్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పే ట్ మున్సిపాల్ కార్పొరేషన్లో నాగార్జున మాంటే స్సోరీ ఐ ఐ టి ఒలింపియాడ్ స్కూల్ ప్రాంగణంలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.... ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో చిన్నారులు ప్రదర్శించిన చంద్రయాన్ నమూనా, హైడ్రాలిక్ బ్రిడ్జి నమూనా, జలవనరుల సద్వినియోగం, మానవ అవయవాలు వాటి పనితీరు నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయని అన్నారు. ఈ సందర్భంగా విఠల్ రెడ్డి మాట్లాడుతూ... సైన్స్ తో పాటు అన్ని సబ్జెక్టులలో విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి తమ అన్ని పాఠశాలలను సైన్స్ ల్యాబ్ లతోపాటు లాంగ్వేజ్ లాబ్ ఆడియో విజువల్ క్లాస్ రూములు మినీ థియేటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్, ఉపాధ్యాయులు ఇన్చార్జి దుర్గా, సంధ్య, ప్రశాంతి, రాధిక, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులలో ప్రశాంతంగా ఇంటర్ ప్రథమసంవత్సర వార్షిక పరీక్షలు

**తొలిరోజు 140మంది విద్యార్థులకు గాను 135మంది విద్యార్థుల హాజరు**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. ఇంటర్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షకు తొలిరోజు 140మంది విద్యార్థులకు గాను 5మంది విద్యార్థులు గైరా హ్జార్ కాగా 135మంది హాజరయ్యారు. ఈసందర్భంగా ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించిన పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్ అయిన కళాశాల ప్రిన్సిపల్ శ్యామలాదేవి, డిపార్ట్‌మెంటల్ అధికారి అయిన ఎన్. జంగయ్యలు చర్యలు చేపట్టారు. నిర్ణీత సమయానికి పరిక్షాకేంద్రానికి చేరుకోని విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోను మరిక్షా హాల్‌లోకి అనుమతించబోమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# వైభవంగా చండీహోమం, పూర్ణాహుతి

● మూడవ రోజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, సినీ నటి మాజీ మంత్రి బాబు మోహన్‌లు.



విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మాజీ మంత్రి బాబుమోహన్‌కు చిత్రపటంను అందిస్తున్న చైర్మన్ లక్ష్మీనారాయణ.



స్వామివారి సేవల్లో ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి.

కీసర,మేజర్‌న్యూస్:చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి విఘ్రహ ప్రతిష్ట మహోత్సవం మూడవ రోజు స్వామి వారి వైధిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. బుధవారం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన యాగశాల్లో వేధపండుతుల వేధ మంత్రోచ్ఛరణాల మధ్య చండీ పారాయణం, చండీ హోమం, పూర్ణాహుతి, దాన్యాధివాసం వంటి పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్‌లు స్వామివారి దర్శనానికి విచ్చేయగా ఆలయ ఫౌండర్ -చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిలు వారిని వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనమనంతరం అతిథులు చండీ హోమం పూర్ణాహుతిలో పాల్గొన్న అనంతరం వారికి స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వాచనంతో పాటు తీర్థప్రసాదాలు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. నూతనంగా నిర్మించినటువంటి శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని పరిశీలించారు. శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

★ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, కీసర మండలం ఎంపీపీ ఇందిరా లక్ష్మీ నారాయణ, నాయకులు తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చండీ హోమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులు.



స్వామివారి సేవల్లో జిల్లా జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి దంపతులు.

# మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

● మేడ్చల్ జిల్లాలో తొలి రోజు పరీక్షకు 1,523 మంది విద్యార్థులు గైరాజర్ ● పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిఐఇఓ. కిషన్



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఐఇఓ కిషన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి..ఈ మేరకు మొదటి పరీక్ష జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఇంటర్ మీడియేట్ విద్యా శాఖ అధికారి ఎం. కిషన్ తెలిపారు. మొదటి పరీక్షకు 67,539 మంది జనరల్ విద్యార్థులకు గాను 66,016 మంది హాజర్ కాగా 1,523 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. అలాగే, 1, 252 మంది ఓకేషనల్ విద్యార్థులకు గాను 1,182 మంది విద్యార్థులు హాజర్ కాగా 70 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మొత్తంగా 68,791 మంది విద్యార్థులలో 1,593మంది విద్యార్థులు ఈ పరీక్షలకు గైర్ హాజరయ్యారు. జిల్లా లో మొత్తంగా 67,198 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని ఆయన వెల్లడించారు. అంతకుముందు ఉదయం కిషన్ కూకట్ పల్లిలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్షా నిర్వహణ తీరును క్షేత్ర స్థాయిలో పరీక్షించారు. నియమ నిబంధనల మేరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు.

# ఘనంగా జాతీయ సైన్స్‌ఫేర్ దినోత్సవం



సైన్స్‌ఫేర్‌లో వివిధ రకాల పరికరాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలు, చార్ట్స్, ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్‌యాదవ్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం సైన్స్‌పై నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమద్, శ్యామ్, పార్వతి, కవిత, స్వరూప, సన, శ్రీవాణి, నవనీత, సమ్రీన్, రూపావతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంను అలవర్చుకోవాలి

పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.వెంకటరత్నం



బార్వాద్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరత్నం.

కోటపల్లి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 28):శాస్త్రీయ దృక్పతాన్ని విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు సి హెచ్.వెంకట్ రత్నం అన్నారు. బుధవారం కోటపల్లి మండలం బార్వాద్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సత్యాన్ని తెలుసుకోడానికి, నిర్ధారించడానికి విజ్ఞాన శాస్త్రం ఏ పద్ధతిని ఉపయోగిస్తుందో ఆ పద్ధతినే దైనందిన జీవితంలో ప్రజలంతా ఉపయోగించడమే శా య దృక్పధాన్ని అలవరుచుకోవడం. సత్యాన్ని తెలుసుకోడానికి సైన్సు అనుసరించే పద్ధతి ఏమిటని 17వ శతాబ్దం నుండి అభివృద్ధి చెందిన ఆధునిక సైన్సు అనుసరించే పద్ధతి. ప్రశ్న, పరిశీలన, పరిశోధన, ప్రతిపాదన, ప్రయోగం, దాన్నుండి వచ్చిన సమాచారాన్ని విశ్లేషించి నిర్ధారణలకు రావడం, ప్రచారం చేయడం ఇదీ శా య పద్ధతి అన్నారు. ఏ విషయమైనా శాస్త్రీయంగా నిలవాలంటే శాస్త్ర ప్రయోగానికి నిలవాలన్నారు. ప్రయోగంలో ఒకసారి వచ్చిన ఫలి తమే ఎన్నిసార్లయినా రావాలని, అలా రాకపోతే దాన్ని ఎటువంటి మినహాయింపులు లేకుండా సైన్సు తిరస్కరిస్తుందన్నారు.

ప్రజలు దైనందిన జీవితంలో శా య దృక్పథాన్ని అనుసరిస్తే వారు పిడివాదాన్నీ, మూఢభావాలనూ, అశా య సంప్రదాయాల నూ వదిలిపెట్టి ఈ విశాల విశ్వంలోని ప్రకృతి నీ దానిలో భాగంగా మానవ సమా జాన్ని, సామాజిక జీవిగా మనిషిలోని శక్తి యుక్తులనూ అర్థం చేసుకోగలుగుతారు. ప్రజలను అలా తయారు చేయగలిగితే సమాజం పురోగమి స్తుంది. అలా కాకుండామూఢాచారాలు, తర్కవిరుద్ధ భావజాలాన్ని పట్టుకు వేలాడితే అవి సమాజాన్ని వెనక్కు నడుపుతాయన్నారు. చాలా మంది శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయడం అనగానే సైన్సును ప్రచారం చేస్తే చాలు అనుకుంటారు. కానీ శా య దృక్పథం అనేది కేవలం సైన్సుకు సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణుగోపాల్, రామచంద్రయ్య,అనిత, రాజశేఖర్,విజయ, ఫరూక్,కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28) :మూడు చింతలపల్లి మండల మేరు కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేరుకుల సంఘం నాయకులు కేక్ కట్ చేసి వేడుకల నిర్వహించి సందర్భంగా వారు మాట్లాడుతూ మేరు కులాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని టైలర్లకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల అధ్యక్షుడు సోమ రాము, మూడు చింతలపల్లి మండల అధ్యక్షుడు ఓజల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు కొత్త రాము, ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్, కోశాధికారి సోమ వెంకటేష్, సభ్యులు ఓజల భానుచందర్, రాచర్ల బలరాం సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కేబీఎస్ బ్యాంకు ఆధ్వర్యంలో కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్



కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో అంబులెన్స్ ఏర్పాటు చేసిన కేబీఎస్ బ్యాంకు అధికారులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): ప్రజలకు అత్యవసర సమయాల్లో ఉపయోగపడే విధంగా కేబీఎస్ బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ బుధవారం కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ బ్రాంచీ పరిధిలో రూ.36 కోట్ల బిజినెస్ కొనసాగుతుందని, ప్రజా సేవలో భాగంగా అత్యవసర సమయాల్లో అంబులెన్స్ ఎంతో దోహదపడుతుందన్నారు. తమ బ్యాంకు సిబ్బందితో విధి నిర్వాహణలో భాగంగా కొడంగల్ నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల్లో డోర్ టు డోర్ సేవలు అందిస్తామన్నారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రప్రియ మాట్లాడుతూ కేబీఎస్ బ్యాంకు సిబ్బంది ఆసుపత్రికి అంబులెన్స్‌ను అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సమాచార అధికారి వీణ, సహాయ సమాచార అధికారి శివకుమారి, కేబీఎస్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, సీజీఎం సత్యనారాయణ, సీఎఫ్‌వో మురళీక్రిష్ణ, కొడంగల్ బ్రాంచీ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కొడంగల్ నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- వికారాబాద్‌లో ఎన్నికల ప్రవర్తన నియమావళి,ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం


ఈవిఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి28)ఃజిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఈవీఎంల గిడ్డంగి ఆవరణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహబూబ్ నగర్ శాసనమండలి ఎన్నికను పురస్కరించుకొని జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొమ్మ రాస్ పేట్, దౌల్తాబాద్, దుద్యాల్ మండలాలకు ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని ఆయన తెలిపారు.మహబూబ్ నగర్ శాసనమండలి ఎన్నికకు సంబంధించి కొడంగల్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కేంద్రంలో 55 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి, షెడ్యూల్ పత్రాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలనపై ప్రతినిధులకు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఎం.సుధీర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ హైస్కూల్ ప్రాంగణంలో జాతీయ సైన్స్ దినోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 28): డాక్టర్ చంద్రశేఖర వెంకట రామన్ ఎఫెక్ట్ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని లార్డ్స్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అనేక సైన్సు నమూనాలు రూపొందించి ప్రదర్శించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివ నారాయణపురం లోనున్న హై స్కూల్ ప్రాంగాణములో బుధవారం నాడు జరిగిన తరగతి గదిలో సైన్సు పాఠ్యాంశాల ద్వారా అభ్యసించిన అంశాలను కార్డు బోర్డు ధర్మకోల్ ఉపయోగించి వర్కింగ్ మోడల్స్ తయారు చేసి వాటి పనితీరుపై వివరణ ఇచ్చారు. ఈ సైన్సు ప్రదర్శనలో రెండు మూడవ తరగతి చిన్నారులు కూడా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి వివరించడం కోసమెరుపుగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా లార్డ్స్ సంస్థ చైర్మన్ వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ...
ఇస్రో చంద్రయాన్, శ్రీశైలం ప్రాజెక్టులు నమూనాలు అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి. చిన్నారులు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనని వీక్షించడానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల మేధో సంపత్తికి ముద్దులయ్యారు. అన్ని రంగాలలో అనేక కోణాలలో తమ పిల్లలను తీర్చిదిద్దుతున్న లార్డ్స్ విద్యాసంస్థలకు కృతజ్ఞత పూర్వకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బే ర్ల శ్రీనివాసరెడ్డి భవిష్యత్తులో కాబోయే సైంటిస్టులు డాక్టర్లు ఇంజనీర్లుగా ఎదుగుతున్న విద్యార్థుల మేధోకృతి అమోఘమని చిన్నారులను అభినందించారు. ఈ సైన్సు ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి లార్డ్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ రామిడి సంతోష్ ఇన్చార్జి మేడం రేఖ కృతజ్ఞతలు తెలిపారు.

## మణికొండలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ః మణికొండ మున్సిపల్‌లోని 7వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్కూల్‌ని ప్రారంభించడానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఈ సందర్భంగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి విక్కమార్కను 7వ వార్డు ప్రజల సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్రటేరియట్‌కు రావాలని కొరారు. ప్రజా సమస్యలు వివరంగా మాట్లాడి అధికారులతో చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ఃకుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షా కేంద్రానీ డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి సీఐ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, పరీక్షా కేంద్రంలోని పరిసర ప్రాంతాల్లోని ఇలాంటి అల్లర్లు లేకుండా చూడాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన కనీస వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు వేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి, చెంగోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, ఏఎస్ఐ సత్యశిల రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పహాడీ షరీఫ్ బాబా షర్ఫుద్దీన్

# 758వ ఉర్సు ఉత్సవాలు

- దర్గాలో పూలు, చాదర్ సమర్పించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- సందల్‌కు స్వాగతం పలికిన పహాడీ షరీఫ్, కందుకూర్ ఇన్స్పెక్టర్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి28):పహాడిషరీఫ్ లోని బాబా షర్ఫుద్దీన్ 758వ ఊర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉర్సు ఉత్సవాలలో సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మంగళవారం రాత్రి దర్గాలోని బాబా షర్ఫుద్దీన్ కు పూలు చాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.బాబా షర్ఫుద్దీన్ 758వ ఉర్సు సంధల్ మంగళవారం రాత్రి బాలాపూర్ లోని బాబా షర్ఫుద్దీన్ నివాసం నుంచి బయలు దేరింది.బాబా షర్ఫుద్దీన్ నివాసం వద్ద ఉదయం నుంచే భక్తులు కుల మతాలకు అతీతంగా వచ్చి పూలు చాదర్ సమర్పించారు. అనంతరం రాత్రి 12గంటలకు ప్రత్యేక ప్రార్థనల,అనంతరం సందల్ ఊరేగింపు బాల పూర్ నుంచి బయలు దేరి కొత్త పేట్, బిస్మిల్లాః కాలనీ, పీర్ కి మండి, జమ్ జమ్ బేకరి, షాహీన్ నగర్, హైవే హోటల్,



జల్ పల్లి గేట్ గుండా పహాడిషరీఫ్ కు చేరుకోగా కమన్ వద్ద పహాడిషరీఫ్ కందుకూరు ఇన్స్పెక్టర్ లు, స్థానికులు దర్గా ముతావల్లీలు, గ్రామస్థులు స్వాగతం పలికారు. అనంతరం దర్గా కు సందల్ సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు దస్తగీర్ నయీమ్, కొండల్ యాదవుతో పాటు శ్రీధర్, ముతావల్లీలు మొయినుద్దీన్,అహ్మద్ అలీ, సలీం,ఇమ్రాన్, ఇర్ఫాన్, నాసిర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపి డాక్టర్ ఒక మహిళతో చేస్తున్న

# 'సెక్స్' వీడియో వైరల్‌తో రచ్చ రచ్చ

- లేట్‌గా వెలుగులోకి వచ్చిన వీడియో
- నీచమైన ఘటనపై సర్వత్రా కన్నెర్ర
- పోలిస్‌లు వెంటనే స్పందించాలి
- ముక్తకంఠంతో ఖండిస్తున్నా జనం



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణములో ఒక అర్ఎంపి డాక్టర్ ఒక మహిళతో చేస్తున్న సెక్స్ వీడియో బయట పడి వైరల్ కావడంతో ఎక్కడ చూసినా ఇదే చర్చ తీవ్ర హల్చల్ గా సాగుతుంది.వారం రోజుల క్రితమే ఈ సెక్స్ వీడియో బయటకు వచ్చిన ఇప్పుడిప్పుడే వాట్సాప్ గ్రూప్ లాల్లో, సోషల్ మీడియాలో ఇంటర్నల్‌గా లేట్‌గా ఒక్కరి నుండి ఒక్కరికి వెళ్లడంతో తాండూరు లో ఎక్కడ చూసినా ఇదే చర్చ సాగుతుంది.ఇంత ఘోరంగా ఇంత నీచమైన కామ వాంఛనతో కీచక సెక్స్‌కు పాల్పడడం ఏమిటీ అని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే తాండూరు టౌన్ లోని ఓల్డ్ వెజిటేబుల్ మార్కెట్ లో క్లినిక్ నడుపుతున్న ఒక్క ప్రబుద్దుడైన ఒక ఆర్ఎంపి డాక్టర్ తన దగ్గర పనిచేసే నర్స్ తొ ఇద్దరు కలసి పూర్తిగా నగ్నంగా అన్నీ కోణాల్లో చేస్తున్న సెక్స్ యాంగిల్స్ ను పక్క ప్లాన్ ప్రకారం వీడియోలో చిత్రీకరించారు. ఇలాంటి వీడియో లను సెక్స్ కు సంబంధించిన నెట్లొ ఆప్లోడ్ చేస్తుంటాడు అని ప్రచారం జరుగుతుంది.ఇదే సెక్స్ వీడియో బయట పడడంతో ఒక్కరి నుండి ఒక్కరికి వెళ్లడంతో హాల్-చల్ గా చర్చ సాగుతుంది. వచ్చి రాని వైద్యం ముసుగులో కొనసాగే ఈ ప్రబుద్ధుడు గతంలో కొన్నేళ్ల క్రితం ఒక మహిళతో వివాహేతర సంబంధం సాగించడంతో మొదటి భార్య చూసి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.అంత జరిగిన మళ్ళీ మళ్ళీ సెక్స్ వీడియోలు తీసుకోవడం అలవాటుగా చేసుకున్నాడని ప్రచారం జరుగుతుంది. ఇప్పుడు ఈ వీడియో బయట పడడంతో సెక్స్ లో పాల్గొన్న మహిళతో ఒప్పందం చేసుకొని ఎలాంటి కేసులు లేకుండా జాగ్రత్తలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొందరు బ్రోకర్స్ మధ్యవర్తులు గా వెళ్లి కామవాంఛ ఎంగిలి మెతుకులకు ఆశపడి డబ్బులు రబట్టుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఒక దళిత మహిళతొ సెక్స్‌లో పాల్గొన్న వీడియో బయటకు వచ్చిన పోలిస్‌లు ఎందుకు స్పందించడం లేదు అని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.వెంటనే ఈ కేసును సుమోటగా తీసుకొని కేసు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

● కరెంటు-నీటి సమస్యలు రాకుండా చూడండి
● అధికారులను ఆదేశించిన ఎంపీపీ మల్లేశం



పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ః అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ మల్లేశం అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పాండు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు ప్రజాప్రతినిధులు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మల్లేశం మాట్లాడుతూ... వేసవికాలంలో భూగర్భ జలాలు ఎండిపోతున్నందున నీటిని వృధా చేయకుండా కాపాడాలని అన్నారు. అధికారుల సూచన మేరకు ఉదయం సాయంత్రం2-3 గంటలు కులాయిల ద్వారా నీటిని వదలాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున సర్వసభ్య సమావేశంలో ఎలాంటి తీర్మానాలు చేయలేదు. రైతులు పీఎం కిసాన్ ఈకేవైసీ చేసుకోవాలని కోరారు వచ్చే నెలలో ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

గ్రామాలలో పలు కరెంటు సమస్యలు ఉన్నప్పటికీ గత జనరల్ బాడీ మీటింగ్‌లో కరెంటు అధికారులు గైరాజరు కావడం గమనర్హం కరెంటు అధికారులు కరెంట్ కట్ చేస్తే చర్యలు చేపట్టాలని ఎంపీడీవోకు సూచించారు. కరెంటు అధికారులు జనరల్ బాడీకి రాణి కారణమేమిటో చెప్పాలని ఎంపీడీవో నోటీసులు జారీ చేయాలని అన్నారు. అనంతరం నూతన ఎంపీడీవో పాండు కు షాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేఘమాల గుప్తా, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అయ్యప్ప ఖాన్, తాసిల్దార్ రమాదేవి, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు ,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సేవలు



చాపలగూడెంలో చెక్కును అందిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ఃజస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సేవలు కొనసాగుతూనే ఉన్నాయి. కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాపలగూడెం గ్రామ పంచాయతీలోని నిరుపేద కుటుంబనికి చెందిన పేర్కంపల్లి కీర్తన అనే అమ్మాయికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య, గ్రామస్తులు గోపాల్, బాలయ్య, బాలకృష్ణయ్య, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

★వాల్యానాయక్ తండాలో..



వాల్య నాయక్ తండాలో చెక్కును పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు.

జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల పరిధిలోని వాల్య నాయక్ తాండలోని, రాంసింగ్ నాయక్ తాండలొ, కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిరుపేద విద్యార్థి గణేష్ కు 2500 రూపాయల చెక్కును బిజెపి నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో పాండు, శంకర్, తండా పెద్దలు, యువజన సంఘం నాయకులు హన్మంతు, పృథ్వి, వినోద్, సంజ్ పాల్గొన్నారు.

# రాకంచెర్ల గేటు వద్ద బస్సులు ఆపండి

● పరిగి డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేత
● డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ పెంటయ్య



డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ః టీఎస్ఆర్టిసి పరిగి డిపో బస్సులు మా గ్రామం గేటు వద్ద ఆపాలని డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య అన్నారు. ఇంటర్ పరీక్షలు ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమయానికి బస్సులు నడపాలని పరిగి డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని రాకంచెర్ల తిరుమలపూర్ సోమన్గుర్తి దేవనన్గూడ రంగాపూర్ తదితర గ్రామాల విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు వెళుతున్నందున పరీక్ష సమయాల్లో ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల బంగారు భవిష్యత్తులో మీరు భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులకు ఒక్కొక్క క్షణం ఎంతో విలువైందని ఆయన అన్నారు. బస్సులను ప్రతి స్టేజిలో ఆపడానికి ఆదేశాలు ఇవ్వాలని డిపో మేనేజర్ ను కోరారు.

# కిష్టాపూర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)ః

దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ప్రముఖ భౌతిక పరిశోధకుడు నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు సందర్భంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా బుధవారం కిష్టాపూర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ అభినందిస్తూ సైన్స్ లాబ్‌ను ప్రారంభించారు.

సైన్స్ క్విజ్, వ్యాస రచన, ఉపన్యాసం వంటి వి నిర్వహించారు. సైన్స్ వల్లనే దేశం అభివృద్ధి జరుగుతుందని, కరోనా వంటి కష్ట కాలం లో కూడ మన దేశ శాస్త్ర వేత్తలు వాక్సిన్ తయారు చేసి అన్ని ఎన్నో దేశాలకు సహాయం అందించమని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో, ఉపాధ్యాయులు మహేంద్రభాహదూర్, వాణి, లక్మరెడ్డి, అమృత, భీంయా నాయక్, గోపాల్, విజయలక్ష్మి, శ్రీలత, శ్రీనివాస్, శాంతి,బాలమని, సువర్ణ, సి ఆర్ పి రెడ్యానాయక్, నర్సిములు, కిరణ్, మల్లేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 2023 సంవత్సరం వార్షిక పోలీస్ బులెటిన్‌ను ఆవిష్కరించిన ఎస్పీ కోటిరెడ్డి



బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)ః

వికారాబాద్ 2023 సంవత్సరంలో వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారులు చెందించిన కేసులు, సాధించిన లక్ష్యాలు, అవర్నెస్ కార్యక్రమాలు, పోలీస్ అధికారులు చేసిన మంచి పనులు మొదలగు అన్ని విషయాలు కలిపి రూపొందించిన 2023 సంవత్సరం వార్షిక పోలీస్ బులెటిన్‌ను జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఎఓ జోతిర్మనీ, వర్టికల్ డిఎస్పి జానయ్య, ఎఆర్ డిఎస్పి వీరేష్, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నవీన ఆదర్శలో ఘనంగా జాతీయ సైన్స్‌ఫేర్




సైన్స్‌ఫేర్‌లో తయారు చేసిన పరికరాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): జాతీయ సైన్స్‌ఫేర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ ప్లే అండ్ హైస్కూల్‌లో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరాలు, చాట్స్, ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. సైన్స్ గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం రాములు, పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, కరస్పాండెంట్ డి.లక్ష్మీ, ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింఎంఆర్ఎఫ్, ఎల్ఓసి చెక్కులు అందజేసిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి



చెక్కులను అందజేస్తున్న దృశ్యం.

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ః

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎన్ఐఎంఎస్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న వారికీ సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ ఓసి చెక్కులు మండలం లోని చంద్రకల్ గ్రామానికి చెందిన కె నాగ్గమ్మ కు కుటుంబ సభ్యులకు లక్ష యాభై వెయ్యిలు రూపాయలు మరియు దౌల్తాబాద్ గ్రామానికి చెందిన గోపాల్ కుటుంబ సభ్యులకు లక్ష 90,000 రూపాయలు బాలం పేట్ గ్రామానికి చెందిన బేబీ మనోగన్న తండ్రి మల్లేష్ కుటుంబ నీకి రెండు లక్షల 70,000 ల చెక్కులు కొడంగల్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు పేద ప్రజలుకు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు సహకారం అందిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం దౌల్తాబాద్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు అక్రమ నిర్మాణం.. - నేడు సక్రమ నిర్మాణమా..?

**- బీజేఎంసీలో అధికారుల మాయాజాలం - టౌన్‌ప్లానింగ్ అధికారుల చేతుల్లో అక్రమం.. సక్రమం.. - అక్రమ నిర్మాణమంటూ గతంలో కూల్చివేత - సదరు నిర్మాణం పూర్తైన వైనం - పనులు నిలిపివేతకు వెళ్లిన మున్సిపల్ సిబ్బందికి బెదిరింపులు, అధికారులకు ఒత్తిళ్లు.. - అక్రమ నిర్మాణాల దుస్థితి ఇంతేనా అంటూ ప్రజల మండిపాటు**




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28) : అక్రమ నిర్మాణాలకు కాదేదీ అడ్డు అన్నట్లు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మారింది. నిర్మాణం, సెల్లార్‌తో పాటు బహుళ అంతస్థులు, వాణిజ్య భవనాలు యదేచ్ఛగా నిర్మిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా వాణిజ్య పరంగా ఉండే షెడ్డులు నిర్మాణలు చేపట్టినా అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడకపోవడం పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. నిర్మాణదారుల వద్ద అధికారులు భారీగా మామూళ్లు తీసుకొని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షెడ్డులు, సెల్లార్, అక్రమ అంతస్తులు నిర్మిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు ఒక్క నోటీసు కూడా జారీ చేయడం లేదు. నిర్మాణ పనులను అడ్డుకోవడం లేదు. అదే అదునుగా నిర్మాణదారులు తాము ఇష్టం వచ్చిన రీతిలో నిర్మాణాలు చేపడుతున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ తమకు తోచిన విధంగా అక్రమ నిర్మాణాలనుప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను పెంచిపోషించడంలోనూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులురికార్డులు సృష్టిస్తున్నారు. ఏకంగా కార్పోరేషన్‌లో ఓ అధికారి, ఓ ప్రజా ప్రతినిధి పూర్తి స్థాయిలో అక్రమ నిర్మాణాలకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలుపుతున్నారు. ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా వెంటనే స్పందించి వాటిని కూల్చివేస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధఃగా అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు వివరిస్తున్నారు. ఎప్పటికప్పుడు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే పుట్టగొడుగుల్లా నిర్మాణాలు ఎందుకు పుట్టుకొస్తాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఏదో ఓ సంఘటన జరిగితే తప్ప అధికారులు మేల్కొనరని, అలాంటి సంఘటనలు జరిగే వరకు అక్రమ నిర్మాణాలను ఇలాగే పెంచి పోషిస్తారని ప్రజలు మండిపడుతున్నారు. తీసుకున్న అనుమతుల మేరకు నిర్మాణాలు జరుగుతున్నాయా లేదా అని విచారించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సైతం నిద్రావస్థలో ఉన్నారా అనే సందేహం కార్పోరేషన్‌లో కలగక మానదని స్థానికులు తెలుపుతున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగమే బాధ్యతతో పని చేస్తే అక్రమ నిర్మాణాలకు కార్పోరేషన్‌లో చోటే ఉండేది కాదని ప్రజలు వివరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను కట్టడి చేసేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ కార్పోరేషన్‌లో మాత్రం ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపించడం లేదనేది బహిరంగంగా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా కార్పోరేషన్ పరిధిలోని 6, 7 వ వార్డులలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. అయినా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదని స్థానికులు వివరిస్తుననారు. కార్పోరేషన్‌లో ఇంత బాహటంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారంటే ఎవరో పెద్ద తలకాయ వారికి సహకరిస్తున్నారని స్థానికులు అనుమానిస్తున్నారు. ప్రధానంగా ఓ ప్రజా ప్రతినిది సహకారంతో ఈ అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలపైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులే వారికి వత్తాసు పలుకుతుంటే ఇక వాటిని ఎవరు అడ్డుకుంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కీలకంగా వ్యవహరిస్తున్న అధికారి పార్టీ నేత..? బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు వెనుక అధికార పార్టీకి చెందిన ఓ నేత కీలకంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు సైతం మౌనంగా ఉండటం ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తుంది. అధికార పార్టీకి చెందిన వారు అండదండగా ఎన్ని నిర్మాణాలను అయినా చేపట్టొచ్చా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేత సహకారంతో చేపడుతుంటే అధికారులు నిద్రపోతున్నారా అంటూప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం కార్పోరేషన్‌లో గుర్రు పెట్టి నిద్ర పోతున్నారా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణంపై టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎక్కడలేని అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్న వాటిని అరికట్టాల్సిన సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

# ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలి

- పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య డిమాండ్



యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): ఉపాధి హామీ చట్టానికి నిధులు నిధులు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పెరుమండ్ల అంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం అనంతరం ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో మాల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడం వలన పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించకపోవడం ప్రభుత్వ అధికారులపై ఆయన మండిపడ్డారు. కనీసం టెంటు. నీళ్లు. మెడికల్ కిట్టు. అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలి. కూలీలకు పనిముట్లు కల్పించాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బి ఇందిరమ్మ. యాదమ్మ. యెట్ట మ్మ. జంగమ్మ. యాదమ్మ. ఈశ్వరమ్మ. కమలమ్మ. అండాలు. రాములు. రోశయ్య. లలిత. రమణ. తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో 144 సెక్షన్




బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 28): బుధవారం నుండి మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఏరియాలో ఇంటర్మీడియట్ పరీక్షల కోసం 13 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి పరీక్షల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మీర్పేట్ పోలీస్ స్టేషన్ నుండి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. నిన్న జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో మొత్తం 13 కేంద్రాలలో 4,687 మంది విద్యార్థులకు గాను 4,496 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయడం జరిగిందని మీర్పేట్ పోలీస్ బృందం తోపాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 28 : ఆమనగల్లు పట్టణంలోని అరబిందో ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి, అకాడమీ అడ్వైజర్ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వచ్చి తిలకించారు. సుమారు 80 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను చాలా చక్కగా బోధించారు. తాత్కాలిక కలెక్టర్గా దీక్షిత, జాయింట్ కలెక్టర్ గా నిహారిక, అడిషనల్ కలెక్టర్ గా శ్వేత, డి ఈ ఓ గా శ్వేత, డిప్యూటీ డిఈఓ గా ప్రసన్న, మినిస్టర్ గా హారిక, శ్రీజ, పాఠశాల ప్రిన్సిపాల్ గా ఆద్య, సాగరిక, వైస్ ప్రిన్సిపాల్ గా ఆదిత్య, శృఎతి, లు వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రమణారెడ్డి, సుధీర్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృఎజనాత్మక శక్తులను బయటికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం నిర్వహించిన వివిధ సాంస్కృఎతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంగ్లిస్ట్‌లో సైన్స్ ఫెయిర్‌కు అనూహ్య స్పందన



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28) ఆంగ్లిస్ట్ హై స్కూల్ లో జరిగిన శాస్త్రీయ సాంకేతిక వైజ్ఞాన ప్రదర్శనకు అనూహ్య స్పందన లభించింది. బుధవారం రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆంగ్లిస్ట్ హై స్కూల్ లో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన శాస్త్రీయ సాంకేతిక వైజ్ఞాన ప్రదర్శన లో వివిధ తరగతుల విద్యార్థిని విద్యార్థులు సృఎజనాత్మక నైపుణ్యత రూపంలో ప్రయోగశాలలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యతో పాటు పరిశోధనాత్మక విద్యపై అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో సృఎజనాత్మక నైపుణ్యతను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. దేశంలో పేరు ప్రతిష్టలుగాంచిన అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు .8వ తరగతి జి శ్రీనిత ,6వ తరగతి జి ధరణి శ్రీ లు ప్రయోగాత్మక వైజ్ఞాన ప్రదర్శనలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28): మండలంలో బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మండలంలో 3 కేంద్రాలలో 1237 మందికి 93 శాతం హజరైనారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. విద్యార్థులు ఇబ్బందుల కలుగకుండా అధికారులు ఏర్పాటు చేశారు.



# ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 28 : ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పరీక్ష సెంటర్ వద్ద పరీక్షలు రాసేందుకు బారులు తీరారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు నాలుగు నిమిషాల ముందే విద్యార్థులు పరీక్ష సెంటర్ కు చేరుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో సుమారు 375 మంది విద్యార్థులకు గాను పరీక్ష మొదటి రోజు 350 మంది హాజరైనట్లు ఇన్విజిలేటర్ వెంకటయ్య తెలిపారు. అదే విధంగా 25 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.